శుక్రవారం 05 జులై2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

1

https://epaper.eyyaltynews.com/

# ముంబై ఎయిర్ పోర్టులో టీమిండియాకు అరుదైన గౌరవం..

# వాటర్ క్యానన్ సెల్యూట్‌తో గ్రాండ్‌గా వెల్‌కమ్



**ఇయ్యాల్టి న్యూస్, ముంబై, జూలై 4:** టీ20 క్రికెట్ ప్రపంచకప్ గెలిచి స్వదేశానికి చేరుకున్న టీమ్ ఇండియాకు దేశం ఘనంగా స్వాగతం పలుకుతోంది. ముంబై విమానాశ్రయానికి చేరుకోగానే భారత క్రికెట్ జట్టు విమానానికి వాటర్ క్యానన్ సెల్యూట్‌తో స్వాగతం పలికారు. భారత్‌లో ఒక బృందానికి వాటర్ ఫిరంగులతో స్వాగతం పలకడం ఇదే తొలిసారి. ఇప్పటి వరకు ఈ సంప్రదాయం కొత్త విమానాలను స్వాగతించడానికి లేదా కొత్త విమానాశ్రయంలో మొదటి విమాన సర్వీసులో మాత్రమే ఉపయోగించబడింది. కొన్ని చోట్ల.. ఎయిర్‌లైన్‌తో అనుబంధించబడిన వ్యక్తుల ప్రత్యేక విజయాలకు ఈ రకమైన స్వాగతం లభించింది. కానీ ఏవియేషన్ సర్వీస్‌తో పాటు, రోహిత్ శర్మ బృందానికి స్వాగతం పలికిన విధానం, భారతదేశంలోని ఏ ప్రధాన మంత్రికి లేదా ముఖ్యమంత్రికి ఇంతటి స్వాగతం లభించలేదు.



తెలంగాణ నిఘా విభాగాలకు నిధులు కేటాయించండి.. అమిత్ షాను కోరిన సీఎం రేవంత్ రెడ్డి 2లో



రహదారులపై తనిఖీలు.. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఆన్ డ్యూటీ 2లో



రాహుల్ గాంధీని కలిసిన ముఖేష్ అంబానీ.. ఎందుకంటే? 3లో



వచ్చే వారం రష్యా, ఆస్ట్రియా దేశాల పర్యటనకు.... ప్రధాని మోదీ... 3లో

# ప్రధాని మోదీతో రేవంత్ భేటీ

## అనంతరం సీఎం ఏం చెప్పారంటే?

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 4:** తెలంగాణ అభివృద్ధి, ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం అంశాలపై ప్రధాని నరేంద్ర మోడీ , కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో చర్చించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విడుదల, అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రం ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మోడీ, అమిత్ షాతో భేటీ అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. ఎన్నికలు ముగిశాయి కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు కొనసాగించాలని పలువురు కేంద్రమంత్రులకు విజ్ఞప్తి చేసినట్లు రేవంత్ రెడ్డి చెప్పారు. తాను చేసిన విజ్ఞాపనలకు కేంద్రం నుంచి సానుకూల స్పందన వచ్చిందని అన్నారు. భేటీలో సీఎంతోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..” గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న సింగరేణి కోల్ బ్లాక్స్ వేలం లేకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలని ప్రధాని మోడీని కోరాం. తెలంగాణకు ఐఐఎం, ఐటీఐఆర్ ప్రాజెక్టు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం. రాష్ట్రంలో సెమీ కండక్టర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లాకు నవోదయ, కస్తూర్బా విద్యాలయాలు ఇవ్వాలని విన్నవించాం. రక్షణ శాఖ భూముల విషయంలోనూ చర్చలు జరిపాం. ఏపీ విభజన చట్టం షెడ్యూల్ 9, 10లో అపరిష్కృత అంశాలకు వెంటనే పరిష్కారం చూపాలని, రాష్ట్ర రహదారులను జాతీయ రాజదారులుగా అభివృద్ధి చేయాలని కోరాం. కూడా రీజనల్ రింగ్ రోడ్డుకు ఒకే నంబర్ ఇవ్వాలని ప్రధానికి చెప్పాం. భద్రాచలం మండలంలోని ఐదు విలీన గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని విజ్ఞప్తి చేశాం. వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ సాధించడం కోసం మా వంతు ప్రయత్నాలు చేస్తున్నాం. సాధ్యమైనంత వరకు అన్ని అంశాలను పరిష్కరిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది” అని తెలిపారు.





### బీజేపీ, బీఆర్ఎస్ ప్రేమించుకుంటే మాకు నో ప్రాబ్లమ్.. దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చిన సీఎం రేవంత్

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 4 : కాంగ్రెస్ ప్రభుత్వంపై విరక్తి చెంది మరికొన్ని రోజుల్లోనే జనం టార్చ్‌లైట్ పట్టుకుని బీఆర్ఎస్ పార్టీని దోలాడుకుంటూ వస్తారన్న గులాబీ బాస్ కేసీఆర్ వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. గురువారం ప్రధాని మోదీతో భేటీ అనంతరం ఢిల్లీలో రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కోసం ప్రజలు దోలాకుంటూ పోవడం కాదు.. అసలు ఆ పార్టీ ఎక్కడ ఉందని ప్రజలు టార్చ్‌లైట్ వేసి వెతుక్కోవాల్సిన పరిస్థితి వస్తుందని మాస్ కౌంటర్ ఇచ్చారు. ఇన్నేళ్లలో ప్రస్తుతం ఉన్నంతటి దీనావస్థలో గతంలో బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ లేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ 23 ఏళ్ల చరిత్రలో ఫస్ట్ టైమ్ లోక్ సభలో ఆ పార్టీకి ప్రాతినిధ్యం లేకుండా పోయిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్, బీజేపీ గురించి తెలంగాణ ప్రజలు అసలు పట్టించుకోవడం లేదని అన్నారు. గతంలో ఇతర పార్టీల నుండి చేరిన నేతలకు కండువాలు కప్పేటప్పుడు బీజేపీకి ఫిరాయింపులు గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ పట్ల బీజేపీ సానుభూతి దేనికోసమని నిలదీశారు. బీజేపీ, కేసీఆర్ ప్రేమించుకుంటే మాకు అభ్యంతరం లేదని రేవంత్ తనదైన శైలీలో వ్యాఖ్యానించారు. ఇక, ఎమ్మెల్యేల చేరికల విషయంలో గతంతో పోలిస్తే మేం చాలా ప్రజాస్వామికంగానే ఉన్నామని క్లారిటీ ఇచ్చారు.

# తెలంగాణ ప్రజల నిర్ణయం..



# దేశ రైతాంగాన్ని నిరూత్సాహపరిచింది

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 4:** ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన తెలంగాణ అనతికాలంలోనే దేశానికి ఆదర్శంగా పాలనను అందించిందని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. విద్యుత్, సాగునీరు, వ్యవసాయ తదితర రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణ దేశ చరిత్రలోనే ముందెన్నడూ లేని విధంగా కొనసాగిందని పేర్కొన్నారు. తెలంగాణ వ్యవసాయ ప్రగతిని చూసి మహారాష్ట్రవంటి పక్క రాష్ట్రాల ప్రజలు తమకూ కేసీఆర్ పాలన కావాలని కోరుకున్నారని తెలిపారు. ఖమ్మం, మహబూబాబాద్, వేములవాడ, నర్సాపూర్, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల నుంచి తనను కలిసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలతో ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అన్నివర్గాలను కడుపులోపెట్టుకొని తెలంగాణను సకలం బాగుచేస్తున్న కేసీఆర్ పాలన పోతదనుకోలేదని, జరిగిన పొరపాటుకు తెలంగాణ సమాజం బాధపడుతున్నదని కార్యకర్తలు, అభిమానులు పేర్కొన్నారు. తిరిగి కేసీఆర్ ముఖమంత్రి కావాలని, జై సీఎం.. జై కేసీఆర్.. జై తెలంగాణ నినాదాలతో తమ మద్దతు ప్రకటించారు. అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్’ నినాదంతో దేశంలో రైతు రాజ్యం తెచ్చుకోవాలని బీఆర్ఎస్‌తో కలిసి అడుగులేస్తూ ముందుకు కదిలిన మహారాష్ట్ర తదితర రాష్ట్రాల ప్రజలు మొన్నటి తెలంగాణ ఎన్నికల ఫలితాలతో తీవ్ర ఆవేదన చెందారన్నారు. కేసీఆర్ పాలన లేకపోవడంతో తెలంగాణ రైతుల కంటే మహారాష్ట్రతోపాటు దేశ రైతాంగమే తీవ్రంగా నష్టపోయిందని ఇటీవల తనను కలిసిన మహారాష్ట్ర నేతలు అన్నారని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమితో రైతు రాజ్యాన్ని అందించగల దమ్మున్న కేసీఆర్ దార్శనిక నాయకత్వాన్ని దేశం కోల్పోయిందని వారు బాధపడ్డారని తెలిపారు. నల్ల చట్టాలను తెచ్చి తమ జీవితాలను, తాము నమ్ముకున్న వ్యవసాయ రంగాన్ని ఆగం చేయాలని చూసిన గత బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ వీధుల్లో దేశ రైతాంగం శాంతియుత పోరాటం చేసిన సంగతిని కేసీఆర్ గుర్తుచేశారు. రైతుల మీద లాఠీఛార్జీ, కాల్పులు జరిపి 700 మంది రైతుల మరణానికి నాటి బీజేపీ సర్కార్ కారణమైందన్నారు.

# అనుమతి లేని పాఠశాలలను వెంటనే మూసివేయాలి

## విద్యాశాఖకు ట్రస్మా వినతి



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 4:** ప్రభుత్వ అనుమతి లేకుండా ఆకర్షనీయ ప్రకటనల తో కార్పొరేట్ పాఠశాలు ,ప్లేస్కూల్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, దీని వల్ల పైచదువులకు వెళ్లే విద్యార్థులు తీవ్రంగా నష్ట పోతున్నారని వాటిని వెంటనే మూసి వేయాలని తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం( ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్ కోరారు. విద్యాసంచాలకులుగా కొత్తగా నియమితులైన నరసింహా రెడ్డిని గురువారం ట్రస్మా ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను సాదుల మధుసూదన్ వివరించారు. ప్రభుత్వ గుర్తింపు లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక పాఠశాలలు వెలుస్తున్నాయని, కొన్ని కార్పొరేట్ స్కూల్లు ఒక బ్రాంచ్ కు గుర్తింపు తీసుకొని అనేక బ్రాంచీలు నడుపుతున్నారని తెలిపారు. గుర్తింపు లేని పాఠశాలలో చదివే విద్యార్థులకు పెర్మనెంట్ ఎడ్యుకేషన్ నంబర్ లేకపోవడం వల్ల అవుట్ ఆఫ్ ది స్కూల్ పిల్లలు గా పరిగణిస్తున్నారని తెలిపారు. పై చదువులకు వెళ్లేటప్పుడు మరియు ఉద్యోగాలకు వెళ్లేటప్పుడు వారికి బోనఫైడ్ సర్టిఫికెట్ లేక పోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. సుమారు ఒక లక్ష మంది విద్యార్థులు ఈ గుర్తింపు లేని పాఠశాలలలో ఉన్నారని, వీరు తెలియక నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం లో సుమారు 34 లక్షల మందివిద్యార్థులకు సాధారణ ఫీజుల తో నాణ్యమైన విద్య అందించడంలో బడ్జెట్ ప్రైవేట్ పాఠశాల పాత్ర, వాటి కృషి ని వివరించారు.వెంటనే ప్రత్యేకంగా ఒక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసి గుర్తింపు లేని పాఠశాలల పై క్రిమినల్ కేసులు పెట్టి వాటిని మూసివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, కోశాధికారి పి. రాఘవేంద్ర రెడ్డి, రాష్ట్ర నాయకులు పల్లె వినయ్ కుమార్, బొల్ల శ్రీకాంత్, అల్తాఫ్ హుస్సేన్, మూర్తి, రాజ్యలక్ష్మి, శ్రీధర్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వర రావు, షేక్ సయాద్ అహ్మద్, మంచాల రఘు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గిల్పని మొదలగు వారు కార్యక్రమం లో పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు హైకోర్టు షాక్.!


## ఆ పిటిషన్ కూడా కొట్టివేత



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 4: విద్యుత్ కొనుగోళ్లపై జస్టిస్ నరసింహా రెడ్డి కమిషన్ రద్దు చేయాలంటూ మాజీ సీఎం కేసీఆర్ వేసిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. ప్రభుత్వ వాదనతో ఏకీభవించిన కోర్టు పిటిషన్ రద్దు చేసింది. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై విచారణకు ఆదేశిస్తూ జస్టిస్ నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసింది. కమిషన్‌ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు మాజీ సీఎం కేసీఆర్. ప్రభుత్వ తరపున వాదనలు వినిపించిన అడ్వకేట్ జనరల్ కొన్ని కీలక అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కమిషన్ ఏర్పాటులో కోర్టులు కలుగజేసుకోలేవని గుర్తు చేశారు. 15 మంది సాక్ష్యులను ఇప్పటి వరకు కమిషన్ విచారించింది. అందులో ట్రాన్స్‌కో, జెన్‌కో అధికారులు కూడా ఉన్నారు. సీఎండీ ప్రభాకర్‌రావును కూడా విచారించింది. కేసీఆర్‌కు కమిషన్ ఏప్రిల్‌లో నోటీసులు జారీ చేసింది. పార్లమెంట్ ఎన్నికల కారణంగా సమయం కావాలని కోరారు. జూన్ 30 వరకు కమిషన్‌కు గడువు ఉంది, జూన్ 15న విచారణకు రావాలని కమిషన్ కోరింది. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నుంచి సైతం వివరాలు సేకరించింది అంటూ అడ్వకేట్ జనరల్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

## ప్రభుత్వ సలహాదారుగా కేకే.....

## కేబినెట్ ర్యాంక్ హోదా : సీఎం రేవంత్ రెడ్డి



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 4: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కే. కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. నిన్న కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఆయన గురువారం ఎంపీ పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి కేకే ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. తిరిగి సొంతగూటికి చేరిన కేకేతో భేటీ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేకే కు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుగా క్యాబినేట్ రాంక్ ఇస్తామని తెలిపారు.

**సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో మహిళలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అంబర్ పేట నియోజకవర్గం బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంబర్ పేట తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇప్పటికీ ఎనిమిది నెలలు పూర్తయినా ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేదని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు డాక్టర్ ఎన్.గౌతంరావు, జి.అనంద్ గౌడ్, నాగభూషణంచారి, కార్పొరేటర్లు వై.అమృత, ఉమారమేష్ యాదవ్, జ్యోతి, చంద్రమౌళి, నీరజ, లాస్య, సరోజ, రత్నప్రభ తదితరులు ఉన్నారు.**

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 4




మిగతా..


## ప్రధాని మోదీతో భారత క్రికెటర్లు.. ఫొటోస్ వైరల్!



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూలై 4: టీ20 ప్రపంచకప్ 2024తో స్వదేశానికి చేరిన భారత క్రికెటర్లు.. గురువారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ప్రధానితో కలిసి భారత ఆటగాళ్లంతా అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ప్రతీ క్రికెటర్‌ను ప్రధాని ఆప్యాయంగా పలకరించి.. అభినందనలు తెలిపారు. టీ20 ప్రపంచకప్ ట్రోఫీతో ప్రధాని ఫొటోలు దిగారు. ఆటగాళ్లతో పాటు కోచ్ రాహుల్ ద్రవిడ్, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, బీసీసీఐ సెక్రటరీ జై షా కూడా మోడీని కలిశారు. ఇందుకు సంబంధించిన ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## తెలంగాణ నిఘా విభాగాలకు నిధులు కేటాయించండి

### అమిత్ షాను కోరిన సీఎం రేవంత్ రెడ్డి



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 4: రాష్ట్ర స్థాయి అత్యున్నత నిఘా విభాగాలైన తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో (టీజీ న్యాబ్), తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీ సీఎస్‌బీ) ఆధునీకరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కలిశారు. సుమారు గంటపాటు కొనసాగిన భేటీలో వివిధ అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. భేటీలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణతో పాటు అరికట్టడానికి కావాల్సిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల కొనుగోలు కోసం టీజీ న్యాబ్‌కు రూ.88 కోట్లు, టీజీ సీఎస్‌బీకి రూ.90 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి కోరారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఐపీఎస్ క్యాడర్ సమీక్ష చేయడం తప్పనిసరని, తెలంగాణకు సంబంధించి 2016లో మొదటి సారి సమీక్ష నిర్వహించారని, నాటి నుంచి సమీక్ష చేయనుందున వెంటనే సమీక్ష చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు 61 ఐపీఎస్ పోస్టులు కేటాయించారని, రాష్ట్ర అవసరాలకు ఐపీఎస్‌లు సరిపోనందున, తెలంగాణకు అదనంగా మరో 29 ఐపీఎస్ పోస్టులు కేటాయించాలని విజప్తి చేశారు.

## ప్రధానితో చంద్రబాబు భేటీ... పలు ప్రధాన అంశాలపై చర్చ



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 4: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా గురువారం ఉదయం ప్రధాని నరేంద్ర మోదీతో ఆయన సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థికసాయం, ఇతర అంశాలపై ప్రధానితో చంద్రబాబు చర్చించారు. దాదాపు అరగంట పాటు సాగిన ఈ సమావేశంలో చంద్రబాబు డిమాండ్లపై ప్రధాని సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. అంతకుముందు కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమైన సీఎం చంద్రబాబు.. వివిధ అంశాలపై మాట్లాడారు. మధ్యాహ్నం కేంద్రమంత్రులు అమిత్‌షా, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశం అయ్యారు. ఇక సాయంత్రం కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, హర్దీప్ సింగ్ పురీతో భేటీ అయ్యారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతి రాజు శ్రీనివాస్ వర్మ.. రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, సీఎస్ నీరబ్ కుమార్, ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

## రహదారులపై తనిఖీలు.. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఆన్ డ్యూటీ




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 4: ఐఏఎస్ అధికారులంతా కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ప్రభుత్వ శాఖల కార్యదర్శులు, సీనియర్ ఐఏఎస్ అధికారుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో.. నగరంలోని పలు ప్రాంతాల్లో శానిటేషన్ పై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కూకట్ పల్లి, జేఎన్టీయు, మూసపేట్, భరత్ నగర్ లో రైతు బజార్ ప్రాంతాల్లో కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. వీధుల్లో పరిశుభ్రమైన వాతావరం ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. చెత్తను తొలగించాలని తెలిపారు. గార్బేజ్ వల్నరేబుల్ పాయింట్ తొలగింపు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు.

## అందుకే ఓడిపోయాం.. జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 4: అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఓటమిపై మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. ఈవీఎం ధ్వంసం, హత్యాయత్నం కేసులో అరెస్ట్ అయ్యి.. ప్రస్తుతం నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ములాఖత్‌లో కలిసిన ఆయన.. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మీద 307 సెక్షన్ కింద కేసు పెట్టారు.. అన్యాయంగా జైల్లో నిర్బంధించారు.. రాష్ట్రవ్యాప్తంగా ఇవే కార్యక్రమాలు జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.. టీడీపీకి ఓటు వేయలేదనే కారణంతోనే ఆస్తులను ధ్వంసం చేయడంతో పాటు దొంగ కేసులు పెడుతున్నారు.. వాళ్లే దాడి చేసి వైసీపీ నేతలపై కేసులు పెడుతున్నారు.. ఇంత దారుణంగా రాష్ట్రంలో పాలన సాగుతోందని మండిపడ్డారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ ఏం చేశాడు.. కులం మతం ప్రాంతం చూడలేదు.. ఏ పార్టీకి ఓటు వేశారు అనే విషయాన్ని కూడా చూడకుండా అందరికీ ప్రభుత్వ పథకాలను ఇంటికి అందించామని గుర్తుచేసుకున్నారు ప్రజలు ఎందుకు ఓటు వేశారు చంద్రబాబు ఆలోచించాలన్న ఆయన.. ప్రజల్లో వ్యతిరేకతతో వైసీపీ ఓడిపోలేదు.. ప్రజలకు మంచి చేసిన ఓడిపోయాం అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు..

## ఏపీ నుంచి వెంటనే రిలీవ్ చేయాలి..తెలంగాణ ఉద్యోగుల వినతి




ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 4:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత.. ఏపీకి చెందిన కొందరు ఉద్యోగులు తెలంగాణలో.. తెలంగాణకు చెందిన మరికొందరు ఉద్యోగులు.. ఆంధ్రప్రదేశ్‌లో విధుల్లో కొనసాగుతూనే ఉన్నారు.. అయితే, సొంత ప్రాంతానికి వెళ్లడానికి వాళ్లు ఎప్పటి నుంచో ప్రయత్నాలు సాగిస్తూనే ఉన్నారు. ఇప్పుడు మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది.. తమను ఆంధ్రప్రదేశ్ నుంచి రిలీవ్ చేయాలని తెలంగాణ ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.. ప్రస్తుతం ఏపీలో 712 మంది స్థానికత ఉన్న ఉద్యోగులు పని చేస్తున్నట్టు వెల్లడించారు.. సచివాలయం, వివిధ హెచ్‌వోడీల కార్యాలయాలు, 9, 10వ షెడ్యూల్ సంస్థల్లో పని చేస్తున్న 224 మంది రాష్ట్ర కేడర్ ఉద్యోగులను కూడా రిలీవ్ చేయాలని కోరుతున్నారు ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు. సీనియార్టీ కొల్పోయినా ఫర్వాలేదని.. తమను తమ రాష్ట్రానికి పంపాలని ప్రాధేయపడుతున్నారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లైనా స్థానికత ఆధారంగా తమను స్వరాష్ట్రానికి పంపకపోవడంపై తెలంగాణ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ విజ్ఞప్తులను పరిష్కరించాలని.. రెండు రాష్ట్రాల (ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి) సీఎంలను అభ్యర్థిస్తున్నారు ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో తమ అంశంపై చర్చించాలని కోరుతున్నారు ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ ప్రాంతానికి చెందిన ఉద్యోగులు.

## పీసీబీ ఫైల్స్, రిపోర్టుల దగ్ధం..ఏపీ డిప్యూటీ సీఎం పవన్ సీరియస్..



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 4: కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ఫైల్స్, రిపోర్టుల దగ్ధంపై గురువారం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరా తీశారు.. కాలుష్య నియంత్రణ మండలికి సంబంధించిన ఫైల్స్, రిపోర్టులను కృష్ణా నది కరకట్టపై దగ్ధం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. దగ్ధం చేసిన ఫైల్స్, రిపోర్టులకు సంబంధించిన వివరాలను తక్షణమే అందించాలని ఆదేశించారు.. ఈ దగ్ధం వెనక ఎవరెవరు ఉన్నారు అని ఆరా తీసిన పవన్. ఇందుకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలకు ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు.. అసలు, పీసీబీ కార్యాలయాల్లో ఫైల్స్, రిపోర్టులు ఏ మేరకు భద్రంగా ఉన్నాయి.. భద్రపరచేందుకు అనుసరిస్తున్న విధానాలు ఏమిటో వెల్లడించాలని ఆధికారులకు ఆదేశించారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.

## రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు: హరీష్ రావు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 4: రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు, ఆత్మహత్యాయత్నాలు నిత్యకృత్యం అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేకపోవడం దుర్మార్గం అని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో మొన్న ఒక రైతు పురుగుల మందు తాగి ప్రాణాలు వదిలగా.. తన సమస్యకు పరిష్కారం చూపడం లేదనే ఆవేదనతో నిన్న సీఎం సొంత జిల్లాలోనే ఓ రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటనలు మరువక ముందే నేడు ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం ఆలియా తండాలో మరో రైతు పురుగుల మందు తాగి ప్రాణాలు వదిలేందుకు సిద్ధమయ్యారు.

రైతుల ఆత్మహత్యలు నివారించేందుకు, వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నించకపోవడం బాధాకరమని హరీష్ రావు పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి పార్టీ ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ.. పట్టెడన్నం పెట్టే రైతుల సంక్షేమం పట్ల లేదని మండిపడ్డారు. పురుగుల మందే రైతన్నలకు పెరుగన్నం అయ్యే దుర్భర పరిస్థితులను ఏడు నెలల కాంగ్రెస్ పాలన మళ్లీ తీసుకువచ్చిందని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని.. రైతుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన హరీష్ రావు డిమాండ్ చేశారు.

## పోలీసుల అదుపులోకి... టాస్క్?ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 4: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ నిందితుడు, టాస్క్?ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. చంచల్ గూడా జైల్లో ఉన్న రాధాకృష్ణ రావును పీటీ వారెంట్ పై పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఓ ల్యాండ్ వ్యవహారంలో వ్యాపారవేతను బెదిరించినదుకు జూబ్లీహిల్స్ లో రాధ కిషన్ పై కేసు నమోదైంది. అంతేకాకుండా.. కంపెనీ వ్యవహారంలో రాధా కిషన్ రావు జోక్యం చేసుకొని సెటిల్మెంట్ చేశారని ఆరోపణలు వచ్చాయి. రూ. 150 కోట్ల కంపెనీని తక్కువ ధరకు మరొకరికి ఇప్పిచ్చారని రాధాకృష్ణన్ రావు పై ఫిర్యాదు నమోదైంది.

# మదుపరుల లాభాల స్వీకరణ... ఫ్లాట్ గా ముగిసిన స్టాక్ మార్కెట్


ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, జూలై 4: భారత స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం ఫ్లాట్ గా ముగిశాయి. గురువారం ఉదయం ట్రేడింగ్ ఆరంభంలో సరికొత్త గరిష్ఠాలను అందుకున్న సెన్సెక్స్, నిఫ్టీ... సాయంత్రం నాటికి స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 62.88 పాయింట్ల వృద్ధితో 80,049.67 వద్ద ముగిసింది. నిఫ్టీ 15.65 పాయింట్ల వృద్ధితో 24,302.15 వద్ద స్థిరపడింది. గురువారవ ఉదయం సెషన్ లో సెన్సెక్స్ 80,392 వద్ద సరికొత్త గరిష్ఠాన్ని నమోదు చేసింది. అక్కడ్నించి మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఫ్లాట్ గా ముగిసింది. నిఫ్టీలోనూ ఇదే ఒరవడి కనిపించింది. అయినప్పటికీ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ కూడా లాభాలతోనే ముగిశాయి.కాగా.. ట్రేడింగ్ లో సన్ ఫార్మా, టాటా మోటార్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్ సీఎల్ టెక్నాలజీస్, టీసీఎస్ షేర్లు లాభాలు అందుకోగా... ఎల్ అండ్ టీ, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి.



## ‘సారీ...లవర్ బర్త్ డే కోసం చోరీ చేస్తున్నా...నెలలో తిరిగిచ్చేస్తానంటూ’..

# లెటర్ పెట్టి మరీ బంగారం, నగదు దోచుకెళ్లిన చిలిపి దొంగ

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 4: తాజాగా తమిళనాడు రాష్ట్రంలో రిటైర్డ్ టీచర్ నివాసంలో దొంగ దోచుకున్నాడు. అయితే., దొంగిలించిన వస్తువులను ఒక నెలలో తిరిగి ఇస్తానని హామీ ఇస్తూ క్షమాపణ లెటర్ రాసి పెట్టి దొంగతనం చేసాడు. విశ్రాంత ఉపాధ్యాయులు అయిన సెల్విన్, అతని భార్య జూన్ 17న చెన్నైలో తమ కుమారుడిని కలవడానికి బయలుదేరినప్పుడు మేగ్నానపురంలోని సాతంకుళంలో ఈ ఆసక్తికరమైన సంఘటన జరిగింది. దంపతులు లేని సమయంలో ఇంటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడానికి ఇంటి పనిమనిషి సెల్విని నియమించుకున్నారు యజమానులు. ప్రతిరోజులాగే జూన్ 26న సెల్వి సెల్విన్ ఇంటికి వెళ్లగా.. మెయిన్ డోర్ తెరిచి ఉండడంతో ఆమెకు అనుమానం వచ్చింది. దాంతో వెంటనే ఆమె సెల్విన్ కు సమాచారం అందించింది. సెల్విన్ ఇంటికి చేరుకుని చూడగా రూ.60 వేలు నగదు, 12 గ్రాముల బంగారు నగలు, ఒక జత వెండి సామాను దోచుకెళ్లినట్లు గుర్తించారు. పోలీసులు సెల్విన్ ఇంటిని పరిశీలించినప్పుడు దొంగ వదిలిపెట్టిన క్షమాపణ లేఖను వారు కనుగొన్నారు. అందులో అతను క్షమాపణలు చెబుతూ.. దొంగిలించిన వస్తువులను ఒక నెలలో తిరిగి ఇస్తానని హామీ ఇచ్చాడు. “నన్ను క్షమించండి.. నెల రోజుల్లో తిరిగి అన్ని




ఇచ్చేస్తాను. నా అమ్మకు బాగాలేదు%ొ% నా లవర్ పుట్టిన రోజు ఉంది కాబట్టి దొంగతనం చేస్తున్నాను..” అని లేఖలో పేర్కొన్నారు. దింతో మేఘానాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## చైనాలో వింత ట్రెండ్.. పానీపూరీతో లైవ్ ఫిష్

### ఫోర్క్‌తో కట్ కాకపోవడంతో నోట్లో పెట్టుకుని మరీ నమిలి తింటున్న పబ్లిక్



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 4: ప్రపంచంలో చాలా ప్రదేశాలలో వివిధ ఆహారపు అలవాట్లు ఉన్నాయి. ప్రజలు విచిత్రమైన ఆహారాన్ని తింటారు. చివరకు పాములు, తేళ్లు, గబ్బిలాలను కూడా వదిలిపెట్టడం లేదు. చాలా మంది ఈ జీవులను నిప్పు మీద కాల్చి, ఉడికించి లేదా వేయించి తింటున్నారు. కొంతమంది వాటిని సజీవంగా కూడా తింటారు. చైనాలో కూడా అలాంటిదే కనిపిస్తుంది. ఈ దేశం దాని సాంకేతికత కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందడమే కాదు. ఆ దేశ ప్రజల వింత ఆహారపు అలవాట్ల కారణంగా తరచుగా ప్రముఖ వార్తల్లో నిలుస్తూ ఉంటారు. ప్రస్తుతం ఓ మహిళ వీడియో వైరల్‌గా మారడంతో సోషల్ మీడియాలో దుమారం రేగుతోంది. ఆన్ లైన్ లో వైరల్ అవుతున్న ఈ వీడియోలో ఒక మహిళ గోల్గప్పలతో పాటు లైవ్ ఫిష్ తినడం కనిపిస్తుంది. చైనాలో ఇదో కొత్త వింత ట్రెండ్. పానీ పూరీల్లో బంగాళాదుంపలు, మసాలాల స్టఫ్ ని నింపి గోల్గప్పస్‌తో పాటు లైవ్ ఫిష్‌తో అలంకరించి వినియోగదారులకు అందిస్తున్నారు. ఒక మహిళ చేతిలో ప్లేట్‌ను పట్టుకుని, అందులో రెండు గోల్‌గప్పలు, ఒక బతికి ఉన్న చేప, టమోటా ముక్కను ఉంచినట్లు వైరల్ వీడియోలో చూడవచ్చు. ఆ మహిళ చేపను ఫోర్క్‌తో కోసి తినడానికి ప్రయత్నిస్తుండగా.. చేప కట్ అవ్వకపోవడంతో ఆమె దానిని నేరుగా నోటిలో పెట్టుకుని నమలడం ప్రారంభించింది. ఈ దృశ్యాన్ని చూసిన ప్రజలు ఉలిక్కిపడ్డారు.

## ఈ మహిళ కోటీశ్వరురాలు.. విడాకుల తర్వాత భవనం వీడి వ్యాన్‌లో జీవిస్తోంది....ఎందుకంటే

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 4: సాధారణంగా కోట్లకు అధిపతులైన యజమానులు విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ.. సకల సౌకర్యాలతో కూడిన విలాసవంతమైన ఇళ్లలో జీవిస్తారు. అయితే కొందరు వ్యక్తులు కోటీశ్వరులు అయినా సరే చాలా సాధారణ జీవితాన్ని గడపడానికి ఇష్టపడతారు. అలాంటి వారు షో ఆఫ్ కోసం అనవసరంగా డబ్బు వృధా చేయరు. ఈరోజుల్లో అలాంటి ధనవంతురాలు అంటే కోట్ల ఆస్తికి యజమాని అయిన ఓ మహిళ వార్తల్లో నిలుస్తోంది. లక్షల ఖరీదైన విలాసాలు ఉన్న భవనం ఉన్నప్పటికీ తనకు వ్యాన్‌లో నివసించడం ఇష్టమని ఆమె వెల్లడించింది. దీని వెనుక కారణం తెలుసుకుని ప్రజలు కూడా ఆశ్చర్యపోతున్నారు. ఈ మహిళ పేరు కైట్లిన్ పైల్. ఇటీవల కైట్లిన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియో షేర్ చేసింది. అందులో విడాకుల తర్వాత తన జీవితంలో ఎలాంటి మార్పులు వచ్చాయో చెప్పింది. వీడియోలో తాను తన జీవితంలో చాలా కష్టపడ్డానని అందుకనే సంపాదన మీదనే దృష్టి పెట్టి ఇప్పుడు తాను మొత్తం 5 మిలియన్ డాలర్లు అంటే 43 కోట్ల రూపాయలకు పైగా సంపదను సృష్టించినట్లు వెల్లడించింది కైట్లిన్ పైల్. తనకు బంగ్లా కూడా ఉందని.. అయితే తాను 84



చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న చిన్న వ్యాన్‌లో నివసించడం ఇష్టమని చెప్పింది.

## మోదీ పర్యటన ముందు ...పాక్‌కి రష్యా బంపర్ ఆఫర్..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 4: కజకిస్తాన్ వేదికగా ఎస్‌సీఓ సమ్మిట్ జరుగుతోంది. ఈ సమ్మిట్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పుతిన్ పాకిస్తాన్‌కి బంపర్ ఆఫర్ ఇచ్చారు. అయితే, ఈ ఆఫర్లను పాక్ ఉపయోగించుకుంటుందా..? లేదా..? అనేది ప్రశ్న. ఒక వేళ పాకిస్తాన్, రష్యాతో వాణిజ్యం పెంచుకునే ప్రయత్నం చేస్తే అమెరికాతో పాటు వెస్ట్రన్ దేశాల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. మరోవైపు పాకిస్తాన్ విదేశీ మారక నిల్వలు అడుగంటిపోయాయి.పాకిస్తాన్‌కి మరింత ఎక్కువ ఇంధన సరఫరా చేసే అవకాశాలపై పుతిన్ చర్చించారు. పుతిన్ షహబాజ్‌తో మాట్లాడుతూ.. “నేను ముఖ్యంగా రెండు కీలక రంగాలను నొక్కి చెప్పాలనుకుంటున్నాను. ఇంధనం మరియు వ్యవసాయ-పారిశ్రామిక రంగాలలో సహకారం. మేము పాకిస్తాన్‌కు ఇంధన వనరులను సరఫరా చేయడం ప్రారంభించాము మరియు ఈ సరఫరాను మరింత పెంచడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మీ అభ్యర్థన మేరకు, పాక్ మార్కెట్‌కు ధాన్యం సరఫరాను పెంచడం ద్వారా పాకిస్థాన్ ఆహార భద్రతకు రష్యా మద్దతు ఇస్తోంది” అని బంపర్ ఆఫర్ ఇచ్చారు.

## ఉగ్రవాదంపై పరోక్షంగా చైనా, పాక్‌ను టార్గెట్ చేసిన జైశంకర్ .. జిన్‌పింగ్ ఎదుటే..!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 4: కజకిస్థాన్ రాజధాని అస్తానాలో ఉగ్రవాదంపై ప్రధాని నరేంద్ర మోదీ చాణక్య అని పిలిచే విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌పై మండిపడ్డారు. షాంఘై సహకార సంస్థ సమావేశంలో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్ సహా పలు దేశాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న జైశంకర్, ఉగ్రవాదులను ప్రోత్సహించే వారికి, సురక్షితమైన స్వర్గధామాన్ని అందించే, ఉగ్రవాదాన్ని విస్మరించే దేశాలను ఒంటరిగా, బహిర్గతం చేయాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరారు. చైనా, పాక్‌లపై పరోక్షంగా ధ్వజమెత్తిన జైశంకర్.. ఉగ్రవాదాన్ని అదుపు చేయకుండా వదిలేస్తే ప్రాంతీయ, ప్రపంచ శాంతికి పెను ముప్పుగా పరిణమించవచ్చని అన్నారు. కజకిస్థాన్ రాజధాని అస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) దేశాధినేతల సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ అభిప్రాయాలను వ్యక్తం చేసిన జైశంకర్, ఉగ్రవాదంపై పోరు అనేది ఎస్‌సీఓ ప్రాథమిక లక్ష్యాలలో ఒకటని అన్నారు.



## రాహుల్ గాంధీని కలిసిన ముఖేష్ అంబానీ..ఎందుకంటే..?



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 4: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని గురువారం ప్రముఖ వ్యాపార వేత్త మఖేష్ అంబానీ కలిశారు. ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ మరియు రాధిక మర్చంట్ వివాహ వేడుకలు జులై 12 న ప్రారంభం కానున్నాయి. ఈ వివాహానికి దేశా విదేశాల్లోని ప్రముఖులకు ఆహ్వాన లేఖలు పంపుతున్నారు. అదే సమయంలో, ముఖేష్ అంబానీ స్వయంగా కొంతమంది అతిథులను పెళ్లికి ఆహ్వానిస్తున్నారు. గురువారం ఢిల్లీలోని కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ నివాసానికి ముఖేష్ అంబానీ చేరుకున్నారు. తన కుమారుడి పెళ్లికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. కొద్ది రోజుల క్రితం ముఖేష్ అంబానీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే ఇంటికి చేరుకుని తన కుమారుడి పెళ్లికి ఆహ్వానించారు. కాగా.. అనంత్-రాధిక వివాహ ఆచారాలు కూడా జులై 3 నుంచి ప్రారంభమయ్యాయని తెలిసిందే. అనంత్, రాధికల మమేరు వేడుక నిర్వహించారు. ఈ సంవత్సరం మార్చిలో, రాధిక మర్చంట్, అనంత్ అంబానీల మొదటి ప్రీ-వెడ్డింగ్ ఫంక్షన్ గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో నిర్వహించారు. దీని తరువాత, ఈ జంట రెండవ ప్రీ-వెడ్డింగ్ ఫంక్షన్ ఇటీవల ఇటలీలో జరిగింది.

# వచ్చే వారం రష్యా, ఆస్ట్రియా దేశాల పర్యటనకు.... ప్రధాని మోదీ

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 4: ప్రధాని నరేంద్ర మోదీ జులై 8 నుంచి 10 వరకు రష్యా, ఆస్ట్రియాల్లో అధికారిక పర్యటనకు వెళ్లనున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం వెల్లడించింది. 22వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహించడానికి అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆహ్వానం మేరకు ప్రధాని నరేంద్ర మోడీ జులై 8 , జులై 9 తేదీల్లో మాస్కోలో పర్యటించనున్నారు. ఇరు దేశాల నాయకులు దేశాల మధ్య ఉన్న బహుముఖ సంబంధాలను సమీక్షించుకోనున్నారు. పరస్పర ఆసక్తి ఉన్న సమకాలీన ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై అభిప్రాయాలను మార్పిడి చేసుకుంటారని అని విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.ఫిబ్రవరి 2022లో తన సైనిక దాడిని ప్రారంభించి పొరుగుదేశమైన ఉక్రెయిన్‌పై దాడి చేసినప్పటి నుంచి ప్రధాని మోడీ రష్యాకు పర్యటన కోసం వెళ్లడం ఇదే మొదటి సారి. 2019లో ఫార్ ఈస్ట్ సిటీ వ్లాడివోస్టాక్‌లో జరిగిన ఆర్థిక సదస్సుకు చివరిసారికి రష్యాలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించారు.అప్పటి నుంచి ఇప్పటివరకు రష్యాలో పర్యటించకపోవడం గమనార్హం. రష్యాలో తన శిఖరాగ్ర సమావేశం అనంతరం ప్రధాని మోడీ జులై 9, జులై 10 తేదీలలో ఆస్ట్రియాలో పర్యటించనున్నారు. 41 ఏళ్లలో యూరోపియన్ దేశంలో భారత ప్రధాని చేసే మొదటి పర్యటన ఇది. వియన్నాలో ప్రధాని మోడీ ఆస్ట్రియా అధ్యక్షుడు



అలెగ్జాండర్ వాన్ డెర్ బెల్లెతో సమావేశమై, ఆ దేశ ఛాన్సలర్ కార్ల్ నెహమ్మర్‌తో చర్చలు జరుపుతారు. ఆ తర్వాత ప్రధాని మోదీ, నెహమ్మర్ ఇరు దేశాలకు చెందిన వ్యాపారవేత్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



శుక్రవారం 05 జులై2024

# బాలయ్య, వెంకీమామలతో కుష్బూ, శోభన స్పెషల్ సెల్ఫీలు..

## చూసి ముర్వాలే

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 4: తాజాగా వరలక్ష్మి శరత్ కుమార్ %-% నికోలయ్ సచ్ దేవ్ వెడ్డింగ్ రిసెప్షన్ చెన్నైలో గ్రాండ్ గా బుధవారం రాత్రి జరిగింది. వీరి రిసెప్షన్ కి తెలుగు, తమిళ్, మలయాళ, కన్నడ, హిందీ పరిశ్రమ నుంచి అనేక మంది సెలబ్రిటీలు హాజరయ్యారు. పలువురు తమిళ రాజకీయ ప్రముఖులు కూడా హాజరయ్యారు. వరలక్ష్మి తండ్రి శరత్ కుమార్, అయన భార్య రాధికా సీనియర్ నటులు అని తెలిసిందే. ఈ ఇద్దరూ గతంలో అన్ని పరిశ్రమలలో నటించడంతో వరలక్ష్మి పెళ్ళికి తమకు అన్ని పరిశ్రమలలో ఉన్న సన్నిహితులని పిలిచారు. ఈ క్రమంలో సీనియర్ నటి కుష్బూ, శోభన, కుష్బూ భర్త సుందర్ కలిసి బాలకృష్ణ, వెంకటేష్ లతో సెల్ఫీలు దిగారు. సరదాగా దిగిన ఈ సెల్ఫీలు కుష్బూ సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీంతో కుష్బూ షేర్ చేసిన ఈ ఫొటోలు వైరల్ గా మారాయి.



## గ్రీన్ వైబ్స్ ఇస్తూ.... అందంగా యాంకర్ శ్రీముఖి

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 4: బుల్లితెరలో తన యాంకరింగ్?తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది శ్రీముఖి. ఈ భామ తాజాగా గ్రీన్ కలర్ డ్రెస్?లో చాలా అందంగా ముస్తాబై ఫోటోషూట్ చేసింది.



## సముద్రం ఒడ్డున... తెల్లచీరలో తడిసి ముద్దయిన నేహా మాలిక్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 4: బాలీవుడ్ బ్యూటీ నేహామాలిక్ లేటెస్ట్ గా సముద్రం ఒడ్డున ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. తెల్లచీరతో తడసి ముద్దవుతా విన్యాసాలు చేస్తోంది...



## చిట్టి నడుము చూపిస్తూ...చిత్రహింసలు పెట్టేస్తోన్న బిగ్ బాస్ బ్యూటీ దివి

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 4: సోషల్ మీడియాలోనే యాక్టివ్ గా ఉండే దివి..ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫొటోస్ షేర్ చేస్తుంటుంది. లేటెస్ట్ గా షేర్ చేసిన ఫొటోస్ చూస్తే అంతే ...మీరు రెప్పవేయడం మర్చిపోతారు...



## కీరవాణికి చిరంజీవి బర్త్డే విషెస్.. పాత రోజులు గుర్తొచ్చాయంటూ ప్రత్యేక వీడియోను షేర్ చేసిన చిరు!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 4: ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ అవార్డ్ విజేత ఎంఎం కీరవాణి పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయనకు సినీ, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు బర్త్డే విషెస్ తెలుపుతున్నారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి కూడా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కీరవాణికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. "ఈ రోజే జన్మించిన మా 'ఆస్కారుడు' ఎం.ఎం. కీరవాణికి నా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు!" అంటూ చిరు ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌కు ఓ వీడియోను కూడా జోడించారు. 'విశ్వంభర' సినిమా తాలూకు మ్యూజిక్ సిట్టింగ్స్ వీడియోలో ఉంది. ఈ వీడియోను చిరంజీవి తన గాత్రంతో పంచుకోవడం విశేషం. తనకు పాత రోజులు గుర్తొచ్చాయంటూ ఈ వీడియోను షేర్ చేసి.. కీరవాణి బర్త్డే స్పెషల్ అంటూ ఆయనకు విషెస్ చెప్పారు."గతంలో సినిమాలకు పాటలు కంపోజ్ చేయాలంటే మ్యూజిక్ డైరెక్టర్ ఆధ్వర్యంలో అందరూ మూవీ టీమ్ కూర్చొని పాటల గురించి చర్చించుకుని ఫైనల్ చేసేవారు. కానీ ఇప్పుడు రోజులు మారిపోయాయి. విశ్వంభర సినిమాతో మళ్లీ ఆ ఆనవాయితీ తీసుకొచ్చారు. మా ఇంట్లో మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి తన టీమ్‌తో కలిసి విశ్వంభర మ్యూజిక్ సిట్టింగ్స్ పెట్టారు" అంటూ చెప్పుకొచ్చారు. ఈ ప్రోగ్రామ్‌లో మెగాస్టార్‌తో పాటు డైరెక్టర్ వశిష్ఠ, మిగతా మూవీ టీమ్ పాల్గొని సందడి చేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.



## బ్లాక్ డ్రెస్‌లో రఫ్ఫాడిస్తూ... రాశి సింగ్ అందాల ఆరబోత

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 4: హీరోయిన్ రాశి సింగ్ తాజాగా ఇలా బ్లాక్ డ్రెస్ లో రఫ్ఫాడిస్తూ అందాలు ఆరబోస్తూ ఫొటోలు షేర్ చేసింది.



## 'రాజా సాబ్' సెట్స్‌లో అడుగుపెట్టబోతున్న ప్రభాస్.. ఎప్పుడంటే.?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 4: టాలీవుడ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ హీరో ఎవరంటే వెంటనే గుర్తొచ్చేది పాన్ ఇండియా స్టార్ ప్రభాస్. గతేడాది సలార్‌తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఇతడు.. లేటెస్ట్‌గా కల్కి 2898 ఏడీతో మరో బ్లాక్ బస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం ఈ రెండు సినిమాలకు సీక్వెల్స్ రానున్నాయి. అయితే సినిమాలతో పాటు ప్రభాస్ మరో మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న తాజా చిత్రం రాజా సాబ్(). ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ ప్రాజెక్ట్ నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీలో ప్రభాస్ లేని కీలక సన్నివేశాలను చిత్రబృందం ప్రస్తుతం తెరకెక్కిస్తుంది. అయితే కల్కి మూవీ విడుదల అయ్యి ప్రభాస్ ఫ్రీ అవ్వడంతో రాజా సాబ్ షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నట్లు తెలుస్తుంది.జులై చివరి వారంలో ప్రభాస్ రాజా సాబ్ సెట్స్‌లో అడుగుపెట్టనున్నారని టాక్. ఇక ఈ షెడ్యూల్?లో ప్రభాస్?పై ముఖ్యమెన సీన్స్ షూట్ చేయనున్నట్లు తెలుస్తుంది. మొదట ఈ సినిమాను తెలుగులో మాత్రమే విడుదల చేయాలనుకున్నారు మేకర్స్. కానీ ప్రభాస్ పాన్ వరల్డ్ లెవల్లో ఉన్న ఇమేజ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ సినిమా టైటిల్‌ను ఛేంజ్ చేశారు. మొదట 'రాజా డీలక్స్' అని ఉన్న ఈ టైటిల్‌ను రాజా సాబ్ అని మార్చారు. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్?పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

06



Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838